హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, నాయకులు

చేర్యాల మండలంలోని ముస్త్యాలలో మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ బర్త్ డే వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

చేర్యాలలో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, నాయకులు

హ్యాపీ బర్త్‌డే..

బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్‌కట్ చేసి సంబురాలు జరపడంతో పాటు అభిమానులు, పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి రాబోయే రోజుల్లో ఉన్నత పదవులను అలంకరించి ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, జూలై 24

హుస్నాబాద్‌టౌన్: కౌన్సిలర్ బొజ్జ హరీశ్ ఆధ్వర్యంలో మొక్క నాటుతున్న బీఆర్ఎస్ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు

బెజ్జంకిలో కేక్ కట్ చేస్తున్న మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు

అక్కన్నపేట : కేక్‌కట్ చేస్తున్న మండలాధ్యక్షుడు సాంబరాజు, మాజీ జడ్పీటీసీ మాలోతు బీలూనాయక్, నేతలు

కోహెడ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మణ్, వట్టిపెల్లి రాజిరెడ్డి, తోట ఆంజనేయులు, తదితరులు

తుంగ చెరువులోకి వాగు నీళ్లు విడుదల చేయాలి

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

తొగుట, జూలై 24 : కూడవెల్లి వాగుకు వరద ప్రవాహం ఉన్నప్పుడు చందాపూర్ మొండి మత్తడి నుంచి ఫీడర్ చానల్ ద్వారా జప్తి లింగారెడ్డిపల్లి తుంగ చెరువు, అల్వాల చెరువుల్లోకి నీటిని విడుదల చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రెండు రోజులుగా కూడవెల్లి వాగు ప్రవహిస్తున్నా తుంగ చెరువులోకి నీళ్లు విడుదల చేయడం లేదని గ్రామానికి చెందిన రైతులు ఫోన్ ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి నీటిపారుదల శాఖ ఈఈ సాయిబాబాతో ఫోన్ లో మాట్లాడారు. జప్తిలింగారెడ్డిపల్లి తుంగ చెరువులోకి వాగు నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని ఆయ న ప్రశ్నించారు. జప్తిలింగారెడ్డిపల్లి తుంగ చెరువుతో పాటు అక్కడి నుంచి అల్వాల చెరువులోకి నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, కాల్వలో ఉన్న పిచ్చి మొక్కలను తొలిగించాలని ఆదేశించారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

కొలువుదీరిన చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ

ప్రమాణ స్వీకారం చేసిన ఏఎంసీ చైర్మన్‌కు అభినందనలు తెలుపుతున్న ప్రతాప్‌రెడ్డి

చేర్యాల, జూలై 24 : పదవీ బాధ్యతలు స్వీకరించిన చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతుల సంక్షేమానికి కృషి చేయాలని డీసీసీ జనగామ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం చేర్యాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. చైర్‌పర్సన్‌గా నల్లనాగుల శ్వేత వెంకటచారి, వైస్ చైర్మన్‌గా కామిడి జీవన్‌రెడ్డితో పాటు డైరెక్టర్లుగా ఇర్రి రాంరెడ్డి, అసర్ల అంజయ్య,అర్జుల పోషిరెడ్డి,వంగ కృష్ణారెడ్డి, బైటి శ్రీనివాస్, ధరావత్ లక్ష్మి, సింగపాక కుమార్, చల్లా అండాలు, బండారి కనకయ్య,బైరగోని భానుప్రకాశ్, పాల లక్ష్మీనారాయణ, తడ్క లింగమూర్తిలను జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు,మార్కెట్ సెక్రటరీ పరమేశ్వర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, కొమురవెల్లి అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే పల్లా

చేర్యాల, జూలై 24 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేర్యాల విలేకరులతో మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడుగా కేటీఆర్ ఉద్యమ కాలం నుంచి ముందుకు సాగుతున్న తీరు ఆదర్శనీయమని కొనియా డారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

సిద్దిపేట, జూలై 24 : సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ లోని విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోఉపాధ్యక్షుడు సంజీవ్ కుమార్, నాయకులు మధిర, గుండె అరుణ్ పాల్గొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు అవుతున్న విద్యార్థులకు రావాల్సిన కాస్మోటిక్ చార్జీలు, పుస్తకాలు, దుప్పట్లు, దోమతెరలు ఇంతవరకు అందజేయలేదన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

చిన్నకోడూరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ

గజ్వేల్, జూలై 24 : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు నట్టేట ముంచిందని, ప్రజలు ఈసారి ఎన్నడూ లేని విధంగా జాతీయ పార్టీలను నమ్మి ఓట్లేస్తే బడ్జెట్‌లో తెలంగాణ అనే పదం లేకుండా వరుసగా మూడోసారి కొలువు దీరిన ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. కుర్చీని కాపాడుకోవడానికే తప్ప దేశ ప్రయోజనాలు, ప్రజలకు ఎలాంటి ఉపయోగకరంగా లేని విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ సమాజం కేసీఆర్ పాలన ఎలా ఉంది ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రం నుంచి జాతీయ పార్టీల తరపున 16 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మం త్రులున్నా బడ్జెట్‌లో రూపాయి రాకపోవడం దురదృష్టకరమన్నారు.

తెలంగాణ ఎంపీలు ఉన్నా.. లేనట్టే

అక్కన్నపేట, జూలై 24 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే తెలంగాణ ఎంపీలు ఉన్నా..లేనట్టుగా ఏర్పడుతుందనీ, బడ్జెట్ కేటాయింపులో కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిందని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని రామవరంలో సమావేశంలో మాట్లాడారు.

నారాయణరావుపేటలో..

నారాయణరావుపేట, జూలై 24 : పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ర్టానికి తీవ్ర అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రమైన నారాయణరావుపేటలో మండల బీఆర్ఎస్ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీపీ బాలకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సంతోశ్ కుమార్, బీఆర్ఎస్ నాయకుడు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆంజనేయులు, పరుశరాములు, నాయకులు బాల్‌రెడ్డి, కిషన్, భాస్కర్,దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరులో..

నంగునూరు, జూలై 24: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంతో పాటు తెలంగాణ ఊసే లేకుండా చేయడం సిగ్గు చేటని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన నంగునూరులో బీఆర్ఎస్ నాయకులు రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేశ్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్సే అన్నారు. నాయకులు కిష్టారెడ్డి, అజీద్, మహేందర్‌గౌడ్, తిరుపతి, రాజు, పరుశరాములు గౌడ్, మల్లయ్య, భిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, బాలపోచయ్య, వెంకట్‌రెడ్డి, నర్సింహులు ఉన్నారు.

తెలంగాణపై వివక్ష

చిన్నకోడూరు, జూలై 24 : తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష.. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ పేరు ఊసే లేదు.. మోదీ ప్రభుత్వం ప్రజలకు తీవ్ర అన్యాయం చేసింది. రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వ అసలు స్వరూపం అర్థమైందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ అన్నారు. మండల కేంద్రం చిన్నకోడూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికే తెలంగాణ ఒక రోల్ మోడల్‌గా కేసీఆర్ అభివృద్ధి చేశారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాముని శ్రీనివాస్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, నాయకులు కీసరి పాపయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, జంగటి శ్రీనివాస్, ఉమేష్‌చంద్ర, సుంచు బాబు పాల్గొన్నారు.

తెలంగాణకు గుండు సున్నా..

సిద్దిపేట, జూలై 24: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో సమానంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, కేంద్ర మంత్రులున్నా తెలంగాణ రాష్ర్టానికి బడ్జెట్లో కేటాయించింది గుండు సున్నా.. అని సిద్దిపేట పట్టణ బీఆర్ ఎస్ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి విమర్శించారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకు లు శ్రీనివాస్ గౌడ్, మహేశ్‌లతో కలిసి ఏర్పా టు చేసిన సమావేశంలో మాట్లాడారు.

యువజన విభాగం ఆధ్వర్యంలో..

సిద్దిపేట, జూలై 24 : తెలంగాణ రాష్ట్రం నుంచి రెండు జాతీయ పార్టీలకు చెందిన 16 మంది ఎంపీలను గెలిపిస్తే రాష్ర్టానికి బడ్జెట్లో కేటాయించింది గుండు సున్నా అని బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగం నాయకులు నిమ్మ రజనీకాంత్ రెడ్డి, యాదగిరి విమర్శించారు. సిద్దిపేట పాత బస్టాండ్ రహదారిలో ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ప్రదర్శించిన గాడిద గుడ్డు బ్యానర్, బడ్జెట్లో కేటాయింపులకు గుండు సున్నా.. బ్యానర్లను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.

సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద గుండు సున్నా బ్యానర్లతో నిరసన తెలుపుతున్న నాయకులు

మత్తు పదార్థాలను నిర్మూలించాలి

సీపీ అనురాధ

పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీపీ అనురాధ

బెజ్జంకి, జూలై 24: పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శించి, గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచి గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలను సమూలంగా నిర్మూలించాలని సిద్దిపేట సీపీ అనురాధ పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆమె బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజల, మహిళ రక్షణ ధ్యేయంగా పని చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆమె వెంట ఏసీపీ మధు, సీఐ శ్రీనివాస్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఐటీ సెల్ ఎస్సైలు నరేందర్, కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గ్రామదేవతలకు ఘనంగా బోనాలు

బోనాలతో వెళ్తున్న మహిళలు

బెజ్జంకి, జూలై 24 : మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ, ఎల్లమ్మ దేవతలకు బుధవారం బోనాలు చేశారు. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్లతో మహిళలు అమ్మవార్ల దేవాలయాలకు వెళ్లి, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

కేరళ హైస్కూల్‌లో..

హుస్నాబాద్, జూలై 24: హుస్నాబాద్‌లోని కేరళ హైస్కూల్ విద్యార్థులు బుధవారం బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ అల్లె శైలేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశిష్ట వ్యక్తి పురస్కార గ్రహీత రంగాచారికి సన్మానం

సన్మానిస్తున్న అర్బన్ ప్రెస్ క్లబ్ సభ్యులు

సిద్దిపేట అర్బన్, జూలై 24 : తెలంగాణ శ్రీవైష్ణవ సంఘం వారు అందించిన విశిష్ట వ్యక్తి పురస్కారాన్ని స్వీకరించిన జిల్లా జర్నలిస్టు సంఘం నేత, సిద్దిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారిని బుధవారం సిద్దిపేట పట్టణంలోని అర్బన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. జర్నలిస్టులు సంజీవరెడ్డి, రంగధాంపల్లి శ్రీను, అర్బన్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సతీశ్, స్వామి, అరుణ్, సంతోశ్, రమేశ్, శ్రీనివాస్, నరేశ్, శ్రీకాంత్, మహేశ్, అంకుశ్, చందు పాల్గొన్నారు.

పరామర్శ..

తొగుట జూలై 24 : అప్పుల బాధ తాళలేక మండలంలోని లింగాపూర్‌కు చెందిన చెపూరి ఆంజనేయులుగౌడ్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లింగాపూర్‌లో మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబీకులను పరామర్శించారు. గ్రామ అధ్యక్షుడు తగరం అశోక్, బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, సంతోశ్, జీడిపల్లి స్వామి, సూతారి రాములు, రాంబాబు, బండారు స్వామిగౌడ్ తదితరులు ఉన్నారు.

చుట్టపు చూపుగా వచ్చివెళ్తున్న కమిషనర్

సీపీఎం చేర్యాల కార్యదర్శి రాళ్లబండి నాగరాజు

చేర్యాల, జూలై 24 : మున్సిపాలిటీలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నా అవేమి పట్టించుకోకుండా మున్సిపల్ కమిషనర్ వారం రోజులకు ఒక్కసారి చుట్టపు చూపుగా వచ్చిపోతున్నాడని సీపీఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు విమర్శించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలోని మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దోమల బెడత విపరీతంగా పెరిగిపోయి, ప్రజలు దవాఖానల పాలవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో ముస్త్యాల ప్రభాకర్, బండకింది అరుణ్, శ్రీహరి, శోభ, మల్లేశం, భాస్కర్, నర్సిరెడ్డి, చందు, రాములు, రంజిత్‌రెడ్డి, ఇబ్రహీం, అస్గర్ పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు అందజేత

మిరుదొడ్డి, జూలై 24 : మండలంలోని అల్వాల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం అనంతరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా ట్రస్టు వ్యవస్థాపకుడు జి.మాధవరెడ్డి స్కూల్ బ్యాగులను అందజేశారు. ఎంఈవో జోగు ప్రభుదాస్, మాజీ వైస్ ఎంపీపీ పోలీసులు రాజులు, మాజీ ఉప సర్పంచ్ దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

జరిమానా

వర్గల్, జూలై 24: అజాగ్రత్తగా వాహనం నడిపి ఓవ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తికి రూ.10 వేల జరిమానా విధించిన సంఘటన బుధవారం గౌరారం పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే.. 2018లో ఉత్తరప్రదేశ్ రాష్ర్టానికి చెందిన మహేందర్‌కుమార్ గౌరారంలో సమీపంలో రోడ్డుపై అతివేగంగా, అజాగ్రత్తంగా లారీ నడుపుతూ ఓవ్యక్తిని ఢీకొట్టడంతో ఆ వ్యక్తి మృతిచెందాడు. సంఘటనపై అప్పట్లో గౌరారం పీఎస్‌లో కేసు నమోదైంది కాగా, బుధవారం గజ్వేల్ కోర్టు జడ్జి ప్రియాంక మహేందర్ కుమార్‌కు రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

కొండపాక(కుకునూరుపల్లి), జూలై 24 : ఉద్యోగులకు బదిలీలు సహజమని పీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రమోషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు.

మురుగు కాల్వ నిర్మాణాన్ని ఆపాలి

వర్గల్, జూలై 24 : మండంలోని చౌదర్‌పల్లిలో గల బాలికల బీసీ గురుకుల హాస్టల్ ముందు ఓవ్యక్తి చేపడుతున్న మురుగు కాల్వ నిర్మాణ పనులను వెంటనే ఆపాలని నేతలు కోరారు. బుధవారం వర్గల్ బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు తుమ్మగణేశ్ ఆధ్వర్యంలో చౌదర్‌పల్లికి చెందిన వివిధ పార్టీలనేతలు తహసీల్దార్ బాల్‌రాజ్, ఎంపీడీవో విజయలక్ష్మీలకు వేర్వేరుగా వినతి పత్రాలను అందజేశారు. మాజీ సర్పంచ్ అయ్యేలం, లింగ రవి, పడిగె రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

గజ్వేల్, జూలై 24: మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో వర్షాలకు దెబ్బతిన్న మట్టి రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య అధికారులకు సూచించారు. బుధవారం ఆయా వార్డులో పర్యటించిన సందర్భంగా ప్రజలకు ఇబ్బందికలిగే పనులను సత్వరమే పరిష్కారిస్తామని వెల్లడిచారు. సీజన్ వ్యాధులు వ్యాప్తించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్‌పీలకు సూచించారు. ఏఈ శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

బాలసదనం, సఖీ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

సఖి కేంద్రంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట కలెక్టరేట్,జూలై 24 : సిద్దిపేట పట్టణంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ సంబంధించిన బాలసదనాన్ని బుధవారం కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించి, బాలసదనంలోని పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత శిశు గ్రహాన్ని వీక్షించి శిశు గృహాల్లో పిల్లలు ఎంతమంది ఉన్నారు, జిల్లానుంచి ఎంతమంది దత్తతకు ఇచ్చారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిశు గ్రహంలో ఉన్న 4 నెలల పాప లాస్యను ఎత్తుకున్నారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న సఖీ కేంద్రాన్ని సందర్శించి నిర్వహణను పరిశీలించారు. అనంతరం అక్కడే నూతనంగా నిర్మిస్తున్న బాలరక్షాభవన్‌ను పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

ఎంపీడీవో కార్యాలయంలో..

సిద్దిపేట, జూలై 24:ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రాలు ప్రజలకు కనపడేలా బ్యానర్లు పెట్టాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. సిద్దిపేట రూరల్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజాపాలన సేవా కేంద్ర విధులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గృహ జ్యోతి మహాలక్ష్మి పథకాల సంబంధించిన కరెక్షన్ దరఖాస్తులు స్వీకరించిన తర్వాత వెంటనే కన్స్యూమర్ నెంబర్ విద్యుత్ యూఎస్‌పీ నెంబర్లను ఆన్లైన్ చేసి దరఖాస్తుదారులకు లబ్ధి చేకూర్చాలన్నారు. మండల కేంద్రాలు మున్సిపల్ కార్యాలయాల్లోనూ ప్రజాపాలన కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు.

చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

మిరుదొడ్డి, జూలై 24 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన హామీ మేరకు చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి (డీబీఎఫ్) పెద్దలింగన్న గారి శంకర్ అన్నారు. బుధవారం చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన హామీ పథకాలకు నిధులు కేటాయించాలని కోరుతూ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల సమగ్ర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మహిళా నాయకులు వెంకటలక్ష్మి, సునీత, అరుణ ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

హుస్నాబాద్, జూలై 24: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని హుస్నాబాద్ ఎస్సై తోట మహేశ్, ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లు తడిగా ఉండి బురదలో వాహనాలు నడపడం కష్టంగా ఉంటుందని, అందుకు అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకొని నడపాలని డ్రైవర్లకు సూచించారు. డిపో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

అప్రమత్తతో ప్రమాదాల నివారణ

సిద్దిపేట టౌన్,జూలై 24 : నమ్మకానికి మారు పేరు ప్రజా రవాణా ఆర్టీసీ అని ట్రాఫిక్ ఎస్సై గోపాల్ రెడ్డి అన్నారు. సిద్దిపేట ఆర్టీసీ డిపోలో బుధవారం ప్రమాద రహిత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లుకు, సిబ్బందికి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మహేశ్వరి, రంజిత్ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

గజ్వేల్, జూలై 24 : ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకొవాలని సీఐ సైదా అన్నారు. జీపీపీ ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. డీఎం పవన్, అసిస్టెంట్ మేనేజర్ బాబు నాయక్, జమీల్ పాల్గొన్నారు.

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిద్దిపేట జిల్లా పట్టు రైతులు

సిద్దిపేట కమాన్, జూలై 24 : పట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షుడు పెద్దోళ్ల ఐలయ్య అన్నారు. బుధవారం పట్టు రైతుల సమస్యలపై సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సహకార సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ షేక్ యాస్మిన్ భాషకు వినతి పత్రం అందజేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు పెద్దోళ్ల నర్సింహులు, ఉపాధ్యక్షులు ఖమ్మంపల్లి యాదగిరి, బి. నరసింహులు, ఆర్.రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు ఆపరేషన్లు

సిద్దిపేట కమాన్, జూలై 24 : సిద్దిపేట పట్టణంలో వీధి కుక్కలకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌లో వీధికుక్కల నియంత్రణ ఆపరేషన్లు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులా రాజనర్సు అధికారులను ఆదేశించారు. బుధవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సత్యప్రసాద్‌రెడ్డితో కలిసి ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఏబీసీ)పై సమీక్ష నిర్వహించారు. పట్టణంలో 5 వేల పైగల వీధి కుక్కలు ఉన్నట్లు గుర్తించగా 2021 – 2022 వరకు దాదాపు 3 వేల పైగల వీధి కుక్కలకు ఆపరేషన్లు చేశామని అధికారులు తెలిపారు. కుక్కల బెడద కారణంగా మిగిలిన 2 వేల పైగల వీధి కుక్కలను పట్టుకుని ఆపరేషన్లు చేసేలా ప్రణాళికలు చేయాలన్నారు. ఎనిమల్ ఎలర్ట్ సొసైటీ సంస్థ సభ్యుడు కె. శ్రీనివాసులు, డీఈ. ప్రేరణ, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు సతీశ్, వనిత, మాధవి, ఏఈ. యాదగిరి, అధికారి సాయికృష్ణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు

150 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మిరుదొడ్డి, జూలై 24 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎఫ్ బియ్యాన్ని పట్టుకొని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించిన సంఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. మిరుదొడ్డి ఎస్సై పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల గ్రామ శివారులో వెళ్లుతున్న డీసీఎం వాహనాన్ని అనుమానం వచ్చి తనిఖీ చేయగా, పీడీపీ బియ్యం ఉన్నట్లు గుర్తించారు.150 క్వింటాళ్ల బియ్యం కర్నాటక రాష్ట్రంలోని బళ్లారి నుంచి దౌల్తాబాద్ మండలంలోని వడ్డెపల్లికి గ్రామానికి తరలిస్తున్నారు. సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పీడీఎఫ్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ గోదాం తరలించారు. అధికారుల నివేధిక ఆధారంగా కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.